11

# రక్షణ గురించి క్రైస్తవులు ఏమని నమ్ముచున్నారు?

ఈ పాఠ్య సరళిలో అన్నింటికంటే ముఖ్యమైన రక్షణ అనే అంశానికి మనము వచ్చాము ఒక వ్యక్తి తన నమ్మకాల్లో అనేక పొరపాట్లను కలిగివుంటూ కూడ రక్షించబడియుండవచ్చు: ఈ రక్షణ అంశమీద అనేక తప్పుడు బోధలను అంగీకరించడం అనేది అతని ఆత్మనే పోగొట్టుకున్నంత పనవుతుంది.

అనేక మతశాఖలు ఈ రక్షణ అనే దాని గురించి ఒక దానికొకటి విరుద్ధంగా వుండే తలంపులను, ప్రమాణాలను బోధించుచుండవచ్చు కాబట్టి బైబిలు గ్రంథం మాత్రం ఎంతో స్వచ్ఛమైన బోధను ఈ అంశం గురించి చేస్తుంది. *క్రైస్తవులు సువార్తకు విధేయత చూపించడం ద్వారా విశ్వాసం ద్వారా కృప చేతనే రక్షించబడియున్నారు అని మేము నమ్ముచున్నాము.*

### రక్షణావశ్యకత

ఎలా రక్షించబడాలి అనే దాన్ని గురించి బోధింపబడే ఒక వ్యక్తి, తాను ఎందుకు రక్షించబడవలెనో అనే విషయాన్ని కూడ అర్థంచేసుకోవాలి, రక్షణ "ఎందుకు" – రక్షణ అవసరం ఏంటి అనే దాన్ని ఒక్కమాటలో చెప్పవచ్చు. అది "పాపము" సుమా! ప్రజలకు రక్షణ ఎంతో అత్యవసరం ఎందుకంటే వారు నశించిపోయి యున్నారు. ఎందుకంటే వారు పాపం చేశారు సుమా! రోమీయులకు 3:23 "అందరూ పాపం చేశారు" అంటూ చెబుతుంది (1 యోహాను 1:8, 10 చూడుడి), మరియు రోమీయులకు 6:23 "పాపంవలన వచ్చు జీతం మరణం" అని చెబుతుంది.

ప్రజలు పాపులుగా పుట్టి చావుకు లోను కాలేదు. యేసు తన శ్రోతలతో వారు మేము నీ రాజ్యంలో ప్రవేశించాలంటే "చిన్న పిల్లల్లా" మారాలి అని చెప్పినాడు (మత్తయి 18:3). మనం ఈ లోకంలో పుట్టినప్పుడు పాపం లేకుండా పుట్టినాము అంటే ఆదాము పాపం లేకుండా సృష్టించబడినాడు కాబట్టి కాని మనకు తెలివి తేటలు వచ్చిన తర్వాత ఆదాములాగే పాపం చేశాము అందుచేత మనం పాపులమయ్యాము. ఈ పాపపు పరిస్థితులల్లో మనం నశంచిపోయి యున్నాము పాపులముగా మన పాపముల విషయం, అపరాధముల విషయం చచ్చిన స్థితిల్లో యున్నాం (ఎఫెసీయులకు 2:1); మరియు "ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును నిరీక్షణలేని వారును లోకమందు దేవుడులేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులైయుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి" (ఎఫెసీయులకు 2:12).

### రక్షణకు మార్గము (ఆధారాలు)

పాపులు ఎలా రక్షింపబడుచున్నారు? దేవునియొక్క కార్యానికి మనిషియొక్క స్పందన

రక్షణకు దారితీస్తుంది.

**దేవుని కార్యము**

*దేవుని కృప.* క్రైస్తవులు దేవుని కృపద్వారా రక్షింపబడినారు. "కృప అంటే అర్హతలేనప్పటకి యిచ్చే అనుగ్రహం" కృపద్వారా రక్షించబడినాము అంటే అసలు మనం దేవుని అనుగ్రహాన్ని పొందడానికి అర్హులము కాదు, అయినప్పటికి ఆయన మనలను రక్షించాడు.

దేవుని కృపను గురించిన తలంపులు పాత నిబంధనలో కూడ చూడగలము. నిర్గమకాండము 34:6, 7ఎ "అతనియెదుట యెహోవా అతని దాటి వెళ్లుచు – యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా ఆయన వెయ్యివేలమందికి కృపనుచూపుచు దోషమును అపరాధమును పాపమును క్షమించును" పాత నిబంధనలో మనం గమనించినట్లయితే దేవుడు ఇశ్రాయేలీయులపట్ల చూపిన కృప వారు అర్హతలేని వారైనప్పటికి ఆయన వారి పట్ల ప్రేమానురాగాలు చూపించినాడు.

ప్రజలు కృప ద్వారా రక్షించబడినారని బైబిలు ఈనాడు సెలవిస్తుంది. దేవుడు కృపామయుడు కాబట్టి మనకొరకు మరణించడానికి తన ఏకైక కుమారుని పంపియున్నాడు (యోహాను 3:16). అనేక వాక్య భాగాలు "కృప" అనే మాట వాడబడనప్పటికి దేవుని ప్రేమను గురించి మాత్రం ప్రస్తావిస్తాయి. ఉదాహరణకు రోమీయులకు 5:8, దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; "ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" లూకా సువార్తలోని 15 అధ్యాయంలో, తప్పిపోయిన కుమారుని గురించిన వివరణలో తప్పుచేస్తున్న తన కుమారుని పట్ల తండ్రి చూపించిన కృప దీనికి సూచన. దీనికి తోడు మరికొన్ని వాక్య భాగాలు మనం కృపవలన రక్షింపబడ్డాం అని చెప్పుతున్నాయి. ఎఫెసీయులకు 2:8, 9, "మీరు విశ్వాసముద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు ..." రోమీయులకు 3:24 "కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు." తీతు 3:5–7, "మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతలమని తీర్చబడి, నిత్యజీవమునుగూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను."

క్రీస్తుకు వేరుగావున్న వారు అనుకునేదేమంటే వారి మంచి పనులద్వారా రక్షణ సంపాదించుకోగలమని అనుకొన కూడదు. అదే విధంగా క్రైస్తవులు కూడా తాము రక్షణకు అర్హులమని అందుకే దేవుడు వారిని రక్షించాడని మాత్రం భావించకూడదు. ఏ మనిషికూడ రక్షించబడడానికి అర్హుడు కాదు. అందురూ "పాపమువలన వచ్చు జీతము": మరణాన్ని పొందవలసినవారే సుమా! అయినప్పటికి, దేవుడు తన కృపద్వారా పాపులను రక్షించుచున్నాడు సుమా!

*క్రీస్తు రక్తము.* రక్షణ అనేది దేవుని కృపవలన క్రీస్తు రక్తమును ఆయన యిచ్చుటద్వారా మాత్రమే నంటూ బైబిలు చెబుతోంది. యేసు క్రీస్తు "లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" (యోహాను 1:29). ఆయనే యిలా చెప్పినాడు, "ఇది నా రక్తము, అనగా

పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" (మత్తయి 26:28). యోహాను యిలా అంటున్నాడు, "... (యేసు) తన రక్తమువలన మన పాపముల నుండి మనలను విడిపించెను" (ప్రకటన 1:6). పరలోకములోవున్న ప్రజలు "వీరు గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి" (ప్రకటన 7:14). పౌలు యిలా వ్రాస్తున్నాడు, "దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీయులకు 1:7; హెబ్రీయులకు 9:12-14, 28; 10:10, 12, 14, 19, 20 చూడుము). సిలువమీద, క్రీస్తు మన పాప శిక్షను భరించాడు (2 కొరింథీయులకు 5:21). ఆయన త్యాగభరితమైన మరణంవలన మనం రక్షింపబడగలము సుమా! మనం జీవించడానికి ఆయన మరణించాడు. క్రీస్తు మరణించాడు కాబట్టి ఆయన ద్వారానే మనం రక్షణ పొందగలం (అపొస్తలుల కార్యములు 4:12; యోహాను 14:6).

**మనిషి యొక్క స్పందన**

దేవుడు మనలను ప్రేమించినంతవరకు, కేవలం దేవుని కార్యంద్వారా మాత్రమే మనం రక్షించబడలేము సుమా.[1] ఎవరైనా సరే రక్షించబడాలి అంటే దేవుని రక్షణా ప్రణాళికతో సహకరించాలి. దేవుడు తన ప్రజలకు ఎఱ్ఱ సముద్రంలో నీటిని పాయలుగా చేసాడు వారు ఐగుప్తు బారినుండి నిర్భయంగా తప్పించుకున్నారు. దేవుడు తన కృపవలన ఇశ్రాయేలీయులకు యెరికోపై విజయం అనుగ్రహించాడు, అయితే ఆ ప్రజలు చేయవలసిందేమంటే, దాని ప్రాకారం చుట్టూ తిరగాల్సి వచ్చింది. కుష్ఠవ్యాధినుండి నయమాను బాగుపడడానికి అతడైతే యొర్దానులో మునగవలసి వచ్చింది. దేవుని కృపవల్ల మనం మేలు పొందాలంటే ఆయనతో మనం సహకరించవలసియున్నది.

ఈ రోజున, దేవుడు తన కృపద్వారా, రక్షణ భాగ్యం ప్రకాశిస్తుంటే; ప్రజలు రక్షణ పొందాలంటే ఎంతో యిష్టంగా అంగీకరించాల్సియున్నది. ఇక్కడ విషయమేమంటే కృప ద్వారా రక్షణవస్తుంటే ప్రజలు ఆ బహుమానాన్ని తప్పక అంగీకరించాలి అని ప్రజలు గ్రహించడం – అంటే ప్రజలు వారికి వారు తమను రక్షించుకోవాలి (అపొస్తలుల కార్యములు 2:40; KJV; RSV).

అలాంటప్పుడు, పాపులు కృపద్వారా రక్షించబడడానికి ఏమి, చేయాలి? క్రొత్త నిబంధన అందుకు కావలసిన షరతు యిలా తెల్పుచున్నది.

*విశ్వాసము.* మొదటిగా, మనం నమ్మాలి. ఎఫెసీయులకు 2:8, 9 యిలా అంటుంది, "మీరు కృపచేతనే రక్షించబడియున్నారు ... ." విశ్వాసం యొక్క ఆవశ్యకతను గురించి క్రొత్త నిబంధనలో అనేక వాక్యాంశములున్నవి.[2] "విశ్వాసము లేకుండ, దేవునికి యిష్టుడైయుండుట అసాధ్యము" (హెబ్రీయులకు 11:6).

రక్షణ కోసం దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందు విశ్వాసము తప్పక యుంచవలసియన్నది.[3] ఏదెలావున్నా, రక్షించే విశ్వాసం క్రీస్తు యొక్క త్రీత్వానికి సమ్మతించేది కాదు దానికి తోడు అది సంపూర్ణ విశ్వాస, నమ్మిక, విధేయత కార్యసాధకమైన విశ్వాసమైయున్నది. మృతమైన విశ్వాసం క్రియలు లేని విశ్వాసం – మనలను రక్షింపలేదు (యాకోబు 2:24, 26); లేదా క్రీస్తును ఒప్పుకొనిన విశ్వాసము (యోహాను 12:42, 43).

రక్షించే విశ్వాసం ఎలా ఉంటుందంటే క్రీస్తు నందు పూర్తి నమ్మికతో కూడుకొని క్రీస్తుకు అంకితమైపోవాలి అన్నట్లుంది. విధేయతా మార్గానికి కనిపించేది యిలాంటి విశ్వాసమే.

*విధేయత.* రెండవదిగా, పాపలనుండి రక్షించబడవలయునంటే, ప్రజలు దేవునికి విధేయులం కావాలి, విధేయత ప్రాధాన్యత గురించి హెబ్రీ పత్రిక తెలియజేస్తుంది; "ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను"; "తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీయులకు 5:8, 9). యేసు కూడ యిలా చెప్పినాడు, "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15; రోమీయులకు 6:17, 18 చూడము). మనమేది చేస్తామో దాన్ని బట్టి మనం తీర్పుతీర్చబడతాం అంతేగాని మనమేది నమ్ముతున్నామో దాన్ని బట్టి కాదు (2 కొరింథీయులకు 5:10).

ఎవరైతే సువార్తను అంగీకరిస్తారో, విధేయత చూపిస్తారో వారికే నిత్య రక్షణ (2 థెస్సలొనీకయులకు 1:8; 1 పేతురు 4:17; రోమీయలకు 10:16 చూడుము). "విశ్వాసపు విధేయత" అని పౌలు అంటున్నాడు (రోమీయులకు 1:5; 16:26). విధేయత యొక్క ఆవశ్యము ఏదో క్రొత్త నిబంధన చెబుతుంది, యేసు యిలా అన్నాడు, "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21; 7:22–27 చూడుము). మరో సందర్భంలో, "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?" (లూకా 6:46). పౌలు యిలా అంటున్నాడు, "మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని" వారు నశించుదురు (2 థెస్సలొనీకయులకు 1:7–9).

సువార్తకు విధేయత చూపడమంటే ఒకడు యేసునందు విశ్వాసముంచిన తర్వాత తన పాపముల విషయం పశ్చాత్తాపపడాలి (అపొస్తలుల కార్యములు 2:38; లూకా 13:3, 5; అపొస్తలుల కార్యములు 17:30; 2 పేతురు 3:9); క్రీస్తునందు తన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమీయులకు 10:9, 10; మత్తయి 10:32); మరియు బాప్తిస్మము తీసుకొవాలి (ముంచుడం), అనగా పాపక్షమాపణ నిమిత్తం ముంచడం (అపొస్తలుల కార్యములు 2:38). అతని పశ్చాత్తాపము మరియు బాప్తిస్మమువలన అతడు యేసు క్రీస్తుపట్ల తన విశ్వాసాన్ని వ్యక్తపరుస్తాడు ఆయనే రక్షకుడని నిర్ధారించుకుంటడు. ఎప్పుడైతే బాప్తిస్మము తీసుకొనుట అనే అజ్ఞకు శిరసావహిస్తాడో అప్పుడు రక్షించబడుతాడు. రక్షణకు బాప్తిస్మమెంత అవసరమైనదో ఈ క్రింది వాక్య భాగాలద్వారా క్రొత్త నిబంధన మనకు బోధిస్తున్నది:

> "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16).
>
> పేతురు – "మీరు మారుమనుస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38).
>
> "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 22:16).

> దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే (1 పేతురు 3:21).[4]

విశ్వాసము మరియు క్షమాపణ రెండు రక్షణకొరకై కావాలి అని కొందరు అంగీకరిస్తారు, కాని రక్షణకొసం బాప్తిస్మం తప్పనిసరి అన్న విషయాన్ని ఒప్పుకోరు. వారి ఆక్షపణలకు మా ప్రత్యుత్తరాలను ఈ క్రింద విధంగా తెల్పుచున్నాము:

ఆక్షేపణ నం. 1. *"బాప్తిస్మము యొక్క ఆవశ్యకతను గూర్చి చెప్పేవారు, బాప్తిస్మము అనేది ఒక ఆచార ప్రక్రియ మాత్రమే తద్వారా సంఘం యొక్క కృప వారికి సంప్రాప్తిస్తుంది, అంతేగాని బాప్తిస్మం తీసుకొనే వానియొక్క విశ్వాసం అందుకు అక్కరలేదు"* అది అలా కాదు. ఆలాంటి భావం బాప్తిస్మం ఒక ఆచార కార్యమని బైబిలు చెప్పడంలేదు, క్రీస్తు ద్వారా రక్షించబడిన వారందరు ఒక సంఘముగా సమకూడుచున్నారు ఇంకా చెప్పాలంటే ఎవరైతే యేసునందు విశ్వాసముంచారో వారికే ఈ బాప్తిస్మమనేది మేలుకరంగా వుంటుంది. ఎవరైతే "బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై" ఆయనను "మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు *విశ్వసించుటద్వారా ఆయనతోకూడ లేచిరి"* (కొలొస్సయులకు 2:12).

ఆక్షేపణ నం. 2. *"బాప్తిస్మము తీసుకోగానే రక్షణ సంప్రాప్తిస్తుంది అని చెప్పేవాళ్ళు కృపద్వారా కాదు గాని క్రియలద్వారానే రక్షణ అని చెప్పినట్లుంటుంది."* దీనికి విభిన్నంగా బాప్తిస్మమనేది ఎఫెసీయులకు 2:8, 9లో చెప్పబడిన వాక్యానికి అణుగుణంగా మాత్రం లేదు బాప్తిస్మమనేది స్వంత అర్హత మీద ఆధారపడియున్నది అని అనుకోకూడదు. లేదా దేవుని కృప అందించే రక్షణకు అర్హులుగా కావాలని కోరుకోవడం కాదు, ఇక్కడ బాప్తిస్మమునేది దేవుడు నిర్ణయించిన కార్యక్రమం అది దేవుని కృప అనే బహుమతిని ఎలా స్వీకరిస్తామో అన్న దానికి తార్కాణం.

ఆక్షేపణ నం 3. *"మనము బాప్తిస్మము తీసికో గానే రక్షించబడినాము అని, చెప్పినట్లయితే మనం విశ్వాసము ద్వారా రక్షించబడ్డాము అనే దాన్ని కాదని చెప్పినట్లే."* క్రైస్తవులనబడినవారు విశ్వాసముచేతనే రక్షించబడినారు అంటూ బైబిలు చెబుతుంది, అది వాస్తవమే బాప్తిస్మము కార్య రూపకమై మేలైనది కావాలంటే విశ్వాసము ఎంతో అత్యవసరమైనది. విశ్వాసముద్వారా రక్షణ "లేక" బాప్తిస్మముద్వారా రక్షణ అనే వాటిని గురించి మనం ఆలోచింపనేలేదు. ఎందుకంటే, మనం నమ్మిక మరియు బాప్తిస్మముద్వారా రక్షించబడినాము కాబట్టి, ఎప్పుడైతే మన నమ్మక మనలను బాప్తిస్మానికి నడిపిస్తుందో మనము "రక్షింపబడి" యుంటాము (మార్కు 16:16).

ఆక్షేపణ నం. 4. "*బాప్తిస్మమనేది రక్షింపబడడానికి కాదు, అది ఒకడు రక్షింపబడిన తర్వాతనే అది వారికి మేలుకరంగా వుంటుంది.* ఒక సంఘంలో సభ్యత్వం కోసం మరియు ఒక క్రైస్తవునిగా దేవునికి విధేయులమనడానికిది అవసరమైయున్నది." బైబిలు ఏమని చెబుతుందంటే, బాప్తిస్మము పాపక్షమాపణ "కోసం," లేక "నిమిత్తం" (eis, "పొందుటకు") అని చెబుతోంది. అంతేగాని "పాప క్షమాపణ పొందాము" కాబట్టి అని కాదు (అపొస్తలుల కార్యములు 2:38).

అంటే రక్షణ కోసం బాప్తిస్మం కావాలి అనే దానికి ఆక్షేపణ ఎవరైనా చేస్తున్నారంటే

ఎంత విడ్డూరంగా వుంటుంది సుమా! క్రీస్తు కూడ రక్షణ కోసం బాప్తిస్మం తప్పక కావాలని చెప్పియున్నాడు (మత్తయి 28:18-20; మార్కు 16:16; యోహాను 3:5). అపొస్తలుడైన పౌలు కూడా పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము అవసరం అని ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 2:38). ఎవరైతే బాప్తిస్మము తీసుకొన్నారో ఎవరైతే బాప్తిస్మము పొందియున్నారో వారు "నూతన జీవాన్ని" పొందియున్నారు (రోమీయులకు 6:3, 4).

## రక్షణ యొక్క ఫలితాలు

సువార్తకు విధేయులమై విశ్వాసముద్వారా కృపచేత మనం రక్షించబడిన తర్వాత ఏమి జరుగుతుంది?

- మనము రక్షించబడినాము (ఎఫెసీయులకు 2:8, 9; మార్కు 16:16; 1 పేతురు 3:21).
- మనము తీర్పుతీర్చబడినాము (రోమీయులకు 3:24, 5:1; తీతు 3:7) నేను ఏ శిక్షకు పాత్రుడను కాను, నాకు శిక్షావిధియు లేదు (రోమీయులకు 8:1).
- మనము తిరిగి జన్మించాము మరియు నూతన జీవాన్ని పొందినాము, నూతన సృష్టిగా మారినాము (యోహాను 3:3, 5; రోమీయులకు 6:3, 4; 2 కొరింథీయులకు 5:17).
- మనం "క్రీస్తులోనికి వస్తాము" (గలతీయులకు 3:26, 27), అనగా ఎవరిలోనైతే ఆత్మీయ ఆశీర్వాదాలున్నవో వానిలోనికి (ఎఫెసీయులకు 1:3).
- మనము విమోచింపబడినాము (ఎఫెసీయులకు 1:7; రోమీయులకు 3:24).
- మనము దేవుని పిల్లలమవుతాము (గలతీయులకు 3:26).
- ప్రభువు సంఘమనబడిన క్రీస్తు శరీరంలోనికి మనం చేర్చబడినాము (అపొస్తలుల కార్యములు 2:41, 47; 1 కొరింథీయులకు 12:13).
- మన పాపాలు క్షమించబడినవి (అపొస్తలుల కార్యములు 2:38), క్రీస్తు రక్తంలో కడుగబడినాము (అపొస్తలుల కార్యములు 22:16; తీతుకు 3:5; ప్రకటన 7:14).

## ముగింపు

సువార్త సత్యాలు మన జీవితాలనెలా సంధిస్తున్నాయి? మొదటిగా మనం వాటికి విధేయులమవ్వాలి. ఎవరైనా యింకా పాపంలోనేవుంటే దేవుని నుండి దూరమై నిరీక్షణ లేనివారుగావున్నట్లయితే క్రీస్తు పైపుకు మరలాలి మరియు సువార్తకు విధేయులై దేవుని కృపద్వారా రక్షింపబడవలెను. రెండవదిగా, ఈ సత్యాలను బోధించాలి. మనం విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడినాము అన్న సత్యాన్ని విడమరచకుండ చెప్పాలి. ఈ విధంగా చెబుతూ యితరులు కూడ పశ్చాతాపపడి బాప్తిస్మము తీసుకొని రక్షణ పొందెలా చేయాలి.

## సూచనలు

[1]మనుష్యులు రక్షించబడడానికి వారేమి చేయాలో అనే వాస్తవాన్ని గురించి రెండు సత్యాలు ఋజువు చేస్తున్నా (1) ఒక సత్యమేమంటే, అందరూ రక్షించబడవలెనని దేవుడు కోరుచున్నాడు (2 పేతురు 3:9) మరియు (2) అనేకులు నశించిపోయారన్న వాస్తవాన్ని బట్టి (మత్తయి 7:13, 14) ఒకవేళ రక్షణ అనేది మొత్తానికి దేవుని చేతిలో వున్నట్లయితే అందరూ రక్షించబడేవారే. ఆయన నిర్మాణ ప్రణాళికలో ఒక వ్యక్తి రక్షించబడినాడా లేక నశించడం అనునది దేవునికి సంబంధించిన విషయం కాదు; అదంతా ఆ వ్యక్తి “దేవునితో సహకరించాలి” అనగా తన యొక్క వ్యక్తిగత రక్షణకైన కార్యంలో సహకరించాలి. ఆ విధంగా దేవుడు తన కృపను బట్టి సిద్ధం చేసిన రక్షణ భాగ్యాన్ని అంగీకరిస్తూ పొందాలి. [2]యోహాను 1:12; 3:16; 5:24; 8:24; 20:30, 31; అపొస్తలుల కార్యములు 16:31; రోమీయులకు 10:9, 10; 15:1 చూడుము. [3]ఈలాంటి విశ్వాసం “వినుటవలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన మాటలవలన కలుగును” (రోమీయులకు 10:17). ఇంకో విధంగా చెప్పాలంటే ఒకరు రక్షించబడాలంటే సువార్త మాత్రం ప్రకటించబడాలి. దేవుడు ప్రకటించేవారిని సంసిద్దునుగా చేశాడు. అది ఆయన ప్రణాళిక (రోమీయులకు 10:14; 1:16; 1 కొరింథీయులకు 1:18–25). [4]మత్తయి 28:18–20; యోహాను 3:5, 27; అపొస్తలుల కార్యములు 10:48; రోమీయులకు 6:3, 4; గలతీయులకు 3:26, 27; కొలస్సయులకు 2:12 చూడుము.